A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 43 గురువారం 10 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైఎస్ఆర్ షాదీ తోఫా లను

# బటన్ నొక్కి ప్రారంభించిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 9:
ఏప్రిల్% జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థికసాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ ఏమన్నారంటే...:
ఆడపిల్లల చదువులను ప్రోత్సహిస్తూ...
దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచే శ్రీకారం చుడుతున్నాం. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా అనే ఈ రెండు కార్యక్రమాలు చదువులను మరింత ప్రోత్సహిస్తూ.. ఆడిపిల్లలు గొప్పగా చదివేటట్టు ప్రోత్సహిస్తూ.. ఆ కుటుంబాలకు ఆర్ధికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమాలు.

మిగతాది 2లో...




## అంగళ్లులో నా హత్యకు

# కుట్ర జరిగింది

### చంద్రబాబు సంచలన ఆరోపణలు

అంగళ్లు ఘర్షణల విషయంలో తనపై కేసు నమోదు చేయడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. అంగళ్లులో తనను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. తనపై జరిగిన హత్యాయత్నానికి పోలీసులు కూడా సహకరించారని ఆరోపించారు. టీడీపీ కేడర్‌పైనా దాడులు చేస్తున్నారని సీరియస్ అయ్యారు. పైగా ఇప్పుడు తనపైనే కేసులు పెడుతున్నారని చెప్పారు. అసమర్ధ నాయకుడు ముఖ్యమంత్రి అయితే వ్యవస్థలు ఇలాగే ఉంటాయని ఫైరయ్యారు.

ఈ రోజు విజయనగరంలో మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ.. "మమ్మల్ని చంపి రాజకీయాలు చేస్తారా? రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. అంగళ్లు అల్లర్లపై సీబీఐతో విచారణ జరిపించాలి. నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నది ఎవరో విచారణలో తేలాలి" అని డిమాండ్ చేశారు. "తంబళ్లపల్లి, అంగళ్లులో నాపై హత్యాయత్నం చేశారు. కానీ ఇప్పుడు నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. ఇలాంటిది ఎక్కడా చూడలేదు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాలతోనే నన్ను తిరగనివ్వడంలేదు. ప్రజల తరఫున



పోరాడకుండా అడ్డుకుంటున్నారు" అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఒక పథకం ప్రకారం తనను అడ్డుకుని, హత్య చేయడానికి ప్రయత్నించారని టీడీపీ చీఫ్ చంద్రబాబు ఆరోపించారు. ఎక్కడికెళ్లినా తనపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. "నేను పారిపోవాలా? ఎన్ఎస్‌జీ భద్రత ఉన్న నేనే పారిపోతే ఇక అర్ధమేముంది? వైసీపీ ప్రభుత్వం చేసే దోపీడీని, అవినీతిని నేను ఎదుర్కొని తీరుతాను" అని తేల్చి చెప్పారు



## అర్చకుడిపై దాడి అధికార పార్టీ దాష్టీకానికి ప్రతీక

### -: పవన్ కల్యాణ్

భీమవరం పంచారామక్షేత్రం సోమేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడిపై వైసీపీ నేత దాడి చేయడంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఎవరి కళ్లలో ఆనందం కోసం అర్చకుడిపై దాడి చేసి యజ్ఞోపవీతాన్ని తెంచారని నిలదీశారు. ఇది పాలక వర్గం అహంభావానికి, దాష్టీకానికి ప్రతీక అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆలయ బోర్డు చైర్మన్ భర్త యుగంధర్ చేసిన దాడిని సనాతన ధర్మంపై దాడిగా భావించాలని, ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని పవన్ కోరారు. అర్చకులపై దాడి చేయడం, వారిని ఇబ్బంది పెట్టడం రాక్షసత్వమేనని మండిపడ్డారు. పవిత్ర ఆలయ ప్రాంగణాల్లో అధికార దర్పం చూపడం క్షమార్హం కాదన్నారు. యథా నాయకుడు%-- %తథా అనుచరుడు అనేలా వైసీపీ నాయకులు తయారయ్యారని విమర్శలు చేవారు. ఈశ్వరుని సన్నిధిలో అర్చకుడిపై దాడి చేసిన వ్యక్తిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆదివాసీల హక్కులకు పెద్దపీట

- వారికి అండగా సర్కార్ కార్యక్రమాలు

- ఆదివాసీ దినోత్సవంలో మంత్రి ఇంద్రకరణ్



నిర్మల్,అగస్టు9
ఆదివాసీల హక్కులు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, స్వయం పాలనకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారు. వారి పోరాటాలకు గుర్తుగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధులు కుమ్రం భీం, గోండు వీరుడు రాంజీ గోండు విగ్రహాలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవలే పెద్ద ఎత్తున పోడు భూములు పంచి గిరిజనులకు అండగా నిలిచామని అన్నారు. అలాగే వారికి రైతుబంధు కూడా అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దన్నారు. ఉమ్మడి పాలనలో గిరిజన గ్రామాలకు విద్యుత్ సదుపాయం లేక చీకటిలో మగ్గుతూ నివసించడానికి స్థలాలు, పక్కా గృహాలు లేక పూరిగుడిసెల్లో, పౌష్టికాహారం లేక, చదువుకు, సంపదకు ఆహారానికి, ఆరోగ్యానికి నోచుకోలేక జీవనం కొనసాగించే వారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. వారి కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాలకు 1.52 లక్షల మంది అడవి బిడ్డల కోసం పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్ష ఎకరాల భూమిని 37 వేల కుటుంబాలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఆదివాసీల గూడేలు, గిరిజన తండాలను జీపీలుగా ఏర్పాటు చేసి.. 'మావ నాటే మావ రాజ్.. మా తాండాలో మా రాజ్యం' అనే ఆదివాసీ గిరిజనుల ఆకాంక్షలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీరువల్లే శరద్ పవార్ ప్రధాని కాలేకపోయారు: ప్రధాని మోదీ

### ఇకపైనా పవార్ ప్రధాని అయ్యే అవకాశం లేదన్న మోదీ

### ఎన్డీయే కూటమి ఎంపీలతో జరిగిన సమావేశంలో ప్రధాని వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ స్వార్ధ రాజకీయాల వల్ల ప్రతిపక్షాలలోని ప్రతిభావంతులైన నేతలు కూడా తగిన స్థానం పొందడంలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ ప్రధాని కాకపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. ఈమేరకు మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ కు తన స్వార్ధ రాజకీయాలే తప్ప ఇతరులు, దేశ ప్రయోజనాలపై పట్టింపులేదని మండిపడ్డారు.కాంగ్రెస్ రాజకీయాలతో ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్ వంటి నేతలు ప్రధాని పీఠంపై కూర్చోలేకపోయారని మోదీ విమర్శించారు. ఇకపైనా పవార్ ప్రధాని అయ్యే అవకాశం లేదని తేల్చిచెప్పారు. వారంతా సమర్ధులేనని, ప్రధాని పదవికి అర్హులేనన్న



విషయం అందరికీ తెలుసని చెప్పారు. ఎన్డీయే కూటమిలో మాత్రం అలాంటి స్వార్ధ రాజకీయాలకు చోటులేదని మోదీ ఈ సమావేశంలో స్పష్టం చేశారు. కూటమిలో మిత్రపక్షాలు, వారి ప్రయోజనాలు కూడా తమకు ముఖ్యమేనని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని మోదీ వివరించారు.

# స్కాంగ్రెస్..

## దాని నిజ రూపం ఇది:కేటీఆర్



కర్ణాటకలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడే అవినీతి ఆరోపణల్లో చిక్కుకుంది. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ నుంచి లంచం ఆశించారని ఆరోపిస్తూ పలువురు కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు. గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేసేందుకు లంచం అడుగుతున్నారంటూ బృహన్ బెంగళూరు మహానగర పాలకె (బీబీఎంపీ) కాంట్రాక్టర్ల సంఘం తమ పనులు నిలిపి వేసింది.గత 26 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న 2700 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే విడుదల చేసే వరకూ పనులు చేసేది లేదని స్పష్టం చేసింది. ఈ వార్తలపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో స్పందించారు. ఈ వార్తను తన ట్విట్టర్‌లో షేర్ చేసిన కేటీఆర్ 'స్కాంగ్రెస్.. దాని నిజ రూపాలు' అని ట్యాగ్‌లైన్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముందు నుంచే తీవ్ర వ్యతిరేకత ఉన్న కేటీఆర్ దాన్ని స్కాంగ్రెస్ అని విమర్శిస్తుంటారు

# టిడిపి హయాంలోనే అభివృద్ధి.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 9:

టిడిపి హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలంలో బుధవారం ఆయన మహానంది సమీపంలోని పాలేరు వాగు వంతెన నిర్మాణం మహానంది వ్యవసాయ కళాశాల రోడ్డు తదితర వాటిని పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు మహానంది బోయిలకుంట్ల రోడ్డు నిర్మాణ కోసం తెలుగుదేశం ప్రభుత్వం 13 కోట్ల రూపాయల ఖర్చు చేసిందని కానీ ప్రభుత్వాలు మారడంతో వ్యవసాయ కళాశాల నుండి మహానంది వరకు దాదాపు 3 కిలోమీటర్లు మధ్యలో ఆగిపోయాయని వాటికి సంబంధించి గుంతల రోడ్లకు ఎలాంటి పరమతులు లేదా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. మహానంది బోయిలకుంట్ల రహదారిలోని మహానంది సమీపంలో పాలేరు వాగు వంతెనపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి కూడా వైయస్సార్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మండలంలోని గాజులపల్లె షాదికాన నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో బీజం పడిన నేటికి కూడా దానికి నిధులు కేటాయించి పూర్తి చేయకపోవడం విడ్డూరమన్నారు. ఎదురు ప్రశ్నిస్తే కేసులు బనాయించడం తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముందు మహానంది క్షేత్రంలో స్వామి అమ్మవాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు స్థానిక ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాత్రం స్వాగత కార్యక్రమాల్లో పాల్గొన్న లేదని టిడిపి వర్గాల ఆరోపిస్తున్నాయి. వైసిపి క్రింది స్థాయి కార్యకర్తలు వచ్చినా దేవస్థాన ఈవో స్వాగతం పలికే వారిని కానీ మాజీ ఎమ్మెల్యే వస్తున్నా చలనం లేదని విమర్శించారు. కొన్ని అనివార్య కారణాలతో



రాలేదని విచారణలో భాగంగా కోర్టు కేసులకు సంబంధించి బిజీగా ఉన్నందున రాలేకపోయినట్లు మీడియాకు ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యుడు బన్నూరు రామలింగారెడ్డి తమ్మడపల్లె జనార్దన్ రెడ్డి మహానంది మాజీ దేవస్థానం చైర్మన్ పాణ్యం ప్రసాదరావు గాజులపల్లి ఆర్ఎస్ శీను మరియు మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య ..ఏవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు దేవినేనిఉమా మరియు అమర్నాథ్ రెడ్డి లపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యంగా సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జల ప్రాజెక్టుల్లో జరిగిన విధ్వంసం పై యుద్ధభేరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుండగా చిత్తూరు జిల్లా పుంగనూరు లో వైసీపీ రౌడీలు టిడిపి కార్యకర్తలపై దాడి చేసి విధ్వంసం సృష్టించి ప్రభుత్వమే ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పై హత్యాయత్నం, కుట్ర కేసు నమోదు చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు.

# పేదలకు పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలి..భూమా

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:



బొమ్మల సత్రం నుండి నునేపల్లి వరకు హైవే పక్కన నివసిస్తున్న పేదలకు పునరావాసం కల్పించిన తరువాత వారిని ఖాళీ చేయించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అధికారులను డిమాండ్ చేశారు..ఎన్నో ఏళ్లుగా చుట్టుపక్కల పనులు చేసుకుంటూ రోడ్డు పక్కన నివాసముంటున్న పేదలను బలవంతం గా ఖాళీ చేయిస్తే వారు ఎక్కడ వుంటారు ఏమి తింటారు అని భూమా ప్రశ్నించారు..రోడ్డు వెంబడి నివసిస్తున్న పేదల దగ్గరకు అధికారులు వెళ్లి తాము ఆక్రమణ దారులమని ఖాళీ చేయిస్తే కోర్టుకు వెళ్ళమని ఒక లెటర్ తయారు చేసి పేదలతో బలవంతం గా సంతకాలు చేయిస్తున్నారని ఈచర్యను తాము తీవ్రంగాఖండిస్తున్నామన్నారు..పునరావాసం కల్పించకుండా పేదలను ఇబ్బంది పెడితే వారి పక్షాన నిలబడి వారికి అండగా ఉంటామన్నారు ..ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేదలకు న్యాయం చేయాలని బ్రహ్మానందరెడ్డి కోరారు..కార్యక్రమంలో మంజుల సుబ్బారాయుడు,జయప్రకాష్,మారం వినయ్ కుమార్,మంచాల విజయ భాస్కర్ రెడ్డి,రాంపల్లె రామిరెడ్డి, సతీష్ కుమార్, హరి బాబు,భోగేశ్వర రెడ్డి,నాయుడు,జగదీష్ మరియు ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

- ఆంధ్రప్రదేశ్ రైతులంటే చులకన.
-.వైయస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన 69 జీఓ ను నిర్వీర్యం చేస్తున్న జగన్.
- ఖరీఫ్ లో రైతులకు నీరు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వైసిపి .
-సీఎం జగన్ కు తెలంగాణ రైతు లపై ప్రేమ ఎక్కువ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి రైతుల బాగుకోసం 69 జీఓ ను తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ,నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.జగన్ కు తెలంగాణా ప్రభుత్వంపై ఉన్న ప్రేమ ఆంధ్రప్రదేశ్ రైతుల్ని సాగునీరు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తులసివణంలో రైతులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కష్టాలు గుర్తించి 69 జీఓ ను తీసుకొచ్చారని అన్నారు.జీఓ ముఖ్యవుద్దేశం శ్రీశైలం లో 854 అడుగులకు తక్కువగా వుంటే నీళ్ళు ఎవరికి వదలకూడదు అంటూ జీఓ తెచ్చారని అన్నారు.తండ్రి రైతులకోసం జీఓ తెస్తే తనయుడు తండ్రి ఆశయాలను తుంగలో తొక్కి మన ప్రాంత రైతులకు నీరు ఇవ్వకుండా తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తికి నీళ్ళు వదులుతున్నారు అన్నారు.విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణాకు 10 కుసెక్కుల నీళ్ళు వదలుతు,మన ప్రాంత రైతులకు ఒక్క కుసెక్కు నీరు ఇవ్వలేక పోవడం రైతులపై ఎంత ప్రేమ వుందో అర్థం అవుతోందని అన్నారు.ఖరీఫ్ సీజన్ లో నీళ్ళు వదలాలని కలెక్టర్ కార్యాలయంలో ఇంఛార్జి మంత్రి,కలెక్టర్,అధికారులతో తమ గోడు




చెప్పుకోవాలని వచ్చిన రైతులతో మాట్లాడకుండా పోలీసులతో అడ్డగించడం దారుణమన్నారు.గంటలకొద్దీ సమావేశం పెట్టీ రైతులకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను దృష్టిలో పెట్టుకొని సకాలంలో నీళ్ళు వడిలేవారని గుర్తు చేశారు.అలగనూరు రిజర్వాయర్ మరమత్తులు చేసివుంటే కేసి కెనాల్,తెలుగుగంగ,ఎస్సార్ బిసి కాల్వల పరివాహక ప్రాంత ప్రజలకు ఇబ్బందులు వుండేవి కాదన్నారు.రాష్ట్రంలో ప్రాజెక్టుల దుస్థితి ని నారా చంద్రబాబు నాయుడు వివరిస్తూ వుంటే ఓర్వలేక రాయలసీమ ద్రోహి అంటూ వైసిపి నాయకులు మాట్లాడుతున్నారని,మనకు నీళ్ళు ఇవ్వకుండా తెలంగాణకు నీళ్ళు ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ ద్రోహిగా అభివర్ణించారు.గుండ్రే వుల ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,రైతు వ్యవసాయాన్ని వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.అధికారులకు,నేతలకు అవగాహన లేకుండా జీఓ 54 పై మాట్లాడుతున్నారని వుమ్మడి కర్నూల్,నంద్యాల జిల్లా అధికారులు,నాయకుల సమావేశం రైతుల కోసమా,వారి కోసమా అర్థం కాలేదన్నారు.ప్రధానంగా ఖరీఫ్ సీజన్లో జూలై లో వరి నారా వేసుకొని,ఆగస్ట్ లో నాటు కుంటారని,ఈ సమయంలోనే రైతులకు నీరు అవసరమన్నారు.అధికారులు,నేతలు అవగాహన లేకుండా నేటికీ ఇంకా 15 రోజుల తర్వాత నీరు వదులుతామని చెప్పడం ఎలా వుందంటే ఖరీఫ్ సీజన్ అయిపోయిన తర్వాత వదిలితే ఏమి లాభం అన్నారు.చిన్న పిల్లవాడిని అడిగినా చెపుతారని,సెప్టెంబర్ లో తెగుళ్లు వస్తాయని ఈ విషయం కూడా అధికారులకు తెలియకపోవడం వారి మూర?త్వమే అన్నారు.సబ్జెక్ట్ తెలిసి మాట్లాడటం లేదు,69 జీఓ ను అమలు పరచాలని డిమాండ్ చేశారు.రైతులను అణచివేసే దోరణి మార్చుకోవాలని అన్నారు.రైతులు ఖరీఫ్ కు నీళ్ళ విషయం స్థానిక నాయకులు మాట్లాడరు,చంద్ర బాబు నాయుడు విమర్శించడానికి మాత్రం తీరిక వుంటుందని నేతలకు చురక అంటించారు.రైతులు బాలీ శ్వర రెడ్డి,హరి బాబూ,గోపాల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, బోగేశ్వర రెడ్డిలు తమ ఆవేదనను వ్యక్తపరిచారు.రైతులకు సాగునీరు వదలకపోటే ఖరీఫ్ సీజన్ వైసిపి నాయకులు నాశనం చేసినవారు అవుతారని అన్నారు.ఈ సమావేశంలో కొమ్ము హరి,జగదీష్, చెన్నయ్య,చలపతి, విశ్వనాథ రెడ్డి,శ్రీను,సతీష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైఎస్ఆర్ షాదీ తోఫాలను బటన్ నొక్కి ప్రారంభించిన సీఎం జగన్.

ఈ రోజు పేద తల్లిదండ్రులందరూ తమ పిల్లలను గొప్పగా చదివించి, వారి పెళ్లి కూడా గౌరవప్రదంగా అప్పులు పాలవ్వకుండా బాగా చేయాలని కోరుకుంటారు. అలా జరగాలని ఆశిస్తారు. అలా పేదరికంలో ఉన్న నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, నా దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసమే ఈ పథకం.

వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అప్పులు పాలయ్యే పరిస్థితి లేకుండా, రాకుండా పెళ్లిళ్లు జరిగే పరిస్థితి రావాలని ఆ పిల్లలు బాగా చదివి ప్రతి ఒక్కరూ డిగ్రీవరకు వెళ్లే పరిస్థితి రావాలన్న తలంపుతో ఈ కార్యక్రమం చేస్తున్నాం.

18,883 జంటలకు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం.

ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించి పెళ్లిళ్లు అయిన వారితో పాటు 2023 జనవరి నుంచి మార్చి వరకు వివాహాలు అయి వారిలో కూడా ఏ కారణంగానైనా సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేకపోవడం, అధికారులు తనిఖీకు వచ్చినప్పుడు ఆ సమయంలో లేకపోవడం వంటి రకరకాల కారణాలతో.. ఆ పీరియడ్‌లో రానివారుంటే, అలా మిగిలిపోయిన వారిని కూడా ఇందులో కలిపి ఇవాళ ఈ సహాయం చేస్తున్నాం. మొత్తంగా 18,883 జంటలకు సంబంధించి ఈ రోజు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం.

గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది మార్చి వరకు రెండు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేసాం. ఇవాళ మూడో విడత ఇస్తున్నాం. ఇవాళ ఇస్తున్నదానితో కలిపి.. ఈ మూడు విడతల్లో రూ.267 కోట్లు .... పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేశాం.ఈ కార్యక్రమంలో ఇప్పటికే 35,551 జంటలకు మేలు జరుగుతుంది. ప్రతి ఏడాది మూడునెలలకొకమారు చొప్పున నాలుగు విడతల్లో కళ్యాణమస్తు కార్యక్రమం జరుగుతుంది. ఒక నెలపాటు వెరిఫికేషన్ పూర్తి చేసి, మూడు నెలలకు సంబంధించిన ఆర్థిక సహాయం అందజేస్తారు.

86శాతం మంది డిగ్రీ అమ్మాయిలే...

ఈ పథకం గత ప్రభుత్వంలో ఎలా ఉండేది ? మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ రకమైన మార్పులు తీసుకొచ్చింది ? అన్నది ఆలోచన చేస్తే.

గత ప్రభుత్వంలో చేశామంటే చేశామన్నట్టు మొక్కుబడిగా చేశారే తప్ప... చిత్తశుద్ధిగా చేయలేదు.

పేదల బ్రతుకులు మారాలి. వారికి మంచి జరగాలన్న ఆలోచన ఏ రోజూ జరగలేదు.

ఆ రోజు 2018లోనే 17,709 మందికి దాదాపు రూ.68.68 కోట్లు డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టారు.

ఆ రోజుల్లో కేవలం ఎన్నికలే లక్ష్యంగా పథకాలు తెచ్చారు.

రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తూ...

21 ఏళ్ల తర్వాత పెళ్లిళ్లు చేసుకుంటే...

ఆ తర్వాత పెళ్లిళ్లు చేసినట్లయితే... మైనార్టీలకు గతంలో రూ.50వేలు మాత్రమే ప్రోత్సహకంగా ఇస్తామని ప్రకటించి, ఇవ్వకుండా ఎగరగొట్టిన పరిస్థితుల నుంచి ఇప్పుడు షాదీతోఫా కింద ఏకంగా రూ.1లక్ష ఇచ్చి పెళ్లికి తోడుగా నిలబడే కార్యక్రమం జరుగుతుంది.

వికలాంగులకు గత ప్రభుత్వంలో రూ.1లక్ష ఇస్తామని ప్రకటించి ఎగ్గొట్టారు .ఇప్పుడు మనం వారికి ఏకంగా రూ.1.50 లక్షలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.

భవన నిర్మాణకార్మికులు గత ప్రభుత్వంలో రూ.20వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే... మనం ఈరోజు రూ.40వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.

ఎస్సీలకు గతంలో రూ.40 వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే.. మన ప్రభుత్వంలో రూ.1లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ఎస్టీలకైతే గతంలో రూ.50వేలు ఇస్తామని ఎగ్గొడితే.. మన ప్రభుత్వంలో రూ.1లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.

ఇందులో భాగాంగానే గతంలో మనం ఈ కార్యక్రమాన్ని ప్రకటించినప్పుడు.

ప్రతి అడుగులోనూ మానవత్వంతో..

దూదేకుల, నూర్ భాషాలకు సంబంధించిన మైనార్టీ సోదరులకు రూ.50వేలు వస్తుందని చెపితే.. వాళ్లు కూడా మైనార్టీలే కదా అని... దాన్ని కూడా సానుకూలంగా పరిగణలోకి తీసుకుని వాళ్లకు కూడా రూ.1లక్ష పెంచే కార్యక్రమం చేశాం. గతంలో రూ.1లక్ష రాని 227 జంటలకు అది కూడా ఇస్తున్నాం. ప్రతి అడుగులోనూ మానవత్వం ప్రదర్శించాం. అర్హులెవరూ మిస్ కాకూడదు, నష్టపోకూడదనే తపన, తాపత్రయం ప్రతి అడుగులోనూ మన ప్రభుత్వంలో కనిపిస్తుంది.

ఇవన్నీ కూడా నా పిల్లలందరూ బాగా చదవాలని, గొప్పగా చదివి, పేదిరికం నుంచి బయటకు రావాలని చేస్తున్నాం.

అని సీఎం ప్రసంగం ముగించారు.

# వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద అర్హులైన జంటలకు8, 35,95,000 రూ జమ.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 09:

జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద మూడవ విడతలో అర్హులైన 982 మంది లబ్ధిదారులకు 8,35,95,000 రూపాయలు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద ఏప్రిల్ - జూన్ 2003 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 18,883 మంది అర్హులైన జంటలకు 141.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, మార్కెడ్ ఛైర్మన్ పి పి నాగిరెడ్డి, మైనార్టీ ప్రభుత్వ సలహా దారుడు హబీబుల్లా, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, హస్త కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఎపి స్టేట్ ఇరిగేషన్ చైర్పర్సన్ గిరిజ, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద నంద్యాల జిల్లాలో మూడవ విడతలో అర్హులైన 982 మంది జంటలకు 8,35,95,000 రూపాయలు జమ చేశామన్నారు. గత రెండవ విడతలో 419 మంది లబ్ధిదారులకు 3,21,85,000 రూపాయలు జమ చేశామన్నారు.

ఏప్రిల్%--%జూన్ త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 127 మంది జంటలకు, బనగానపల్లిలో 174 మందికి, నందికొట్కూర్ లో 194 మందికి, డోన్ లో 133 మందికి, నంద్యాలలో 161 మందికి, పాణ్యంలో 64 మందికి, శ్రీశైలంలో 129 మంది వెరసి మొత్తం 982 మంది లబ్ధిదారులకు 8,35,95,000 రూపాయలు పెళ్లికూతుర్ల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మార్కెడ్ చైర్మన్ తదితరుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేశారు



# పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేతకు రంగం సిద్దం.

## -రైతు సోదరులారా ఆందోళన వద్దు.

## -రైతుల కోసం ప్రభుత్వాన్ని ఒప్పించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 9:
నారుమళ్లు సిద్దం చేసుకొని సాగునీటి కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతాంగానికి శుభవార్త. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పట్టుపట్టి సాధించారు. ఇరిగేషన్ శాఖ అధికారులను, ప్రభుత్వాన్ని ఒప్పించి పోతిటరేడ్డిపాడు గేట్లు ఎత్తివేతకు రంగం సిద్దం చేశారు. ఐ ఏ బి మీటింగ్ లో ఏం జరిగిందంటే..? మంగళవారం నాడు నంద్యాల లో ఉమ్మడి కర్నూల్ జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది.ఖరీఫ్ పంటకు సాగునీటిని విడుదల చేసే ప్రణాళిక గురించి చర్చించడమే ఈ మీటింగ్ ఉద్దేశం. ఈ సభలో జిల్లా ఇంఛార్జి మంత్రి అంజాద్ భాష , జిల్లా మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ , గుమ్మనూరు జయరాం, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి లతో పాటు, ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి కాటసాని రాంభూపాల్ రెడ్డి గంగుల నాని, ఎమ్మెల్సీలు అలాగే రెండు జిల్లాల కలెక్టర్లు ,ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




చర్చ ప్రారంభమయ్యాక ప్రస్తుతము శ్రీశైలం రిజర్వాయర్లో ఉన్నటువంటి నీటిమట్టం పరిస్థితి ఏమిటి? అలాగే ప్రస్తుతం వస్తున్న, రానున్న వరద జలాల ఉధృతి ఎంత ఉంది.. ఇలాంటి అంశాలు చర్చించిన అనంతరం పోతిరెడ్డిపాడు నుంచి మన రిజర్వాయర్లకు వరద నీటిని ఏ రోజు నుంచి విడుదల చేయగలము అనే అంశాలపై చర్చించారు. చర్చ సాగుతున్న తీరు బట్టి నీటి విడుదలకు ఇంకో పది రోజులు పట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి జోక్యం చేసుకున్నారు.

శ్రీశైలం రిజర్వాయర్లో నీటి మట్టం 862 అడుగులకు చేరిన ప్రస్తుత తరుణంలో నీటి విడుదలకు ఇంకా ఎందుకు సమయం తీసుకోవాలని ప్రశ్నించారు. తెలంగాణ వారు ఇప్పటికే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని తరలిస్తున్న విషయం సభ దృష్టికి తెచ్చి , మనం మాత్రం ఎందుకు ఆలస్యం చేయాలని అడిగారు.

ఒకవైపు కల్వకుర్తి నుంచి తెలంగాణ వాళ్లు ఎత్తిపోతల తో తోడి వేస్తున్నారు. మరో వైపు విద్యుత్ కోసం వేలాది క్యూసెక్కుల ను కిందికి విడుదల చేస్తున్నారనీ, మన ప్రాంతంలో మాత్రం నారు మళ్ల ఎండ పెట్టుకుంటూ రైతులు దీనంగా ఎదురు చూడాలా? ఇదేం న్యాయం? అంటూ నిలదీశారు.పోతిరెడ్డి పాడు గేట్లు తక్షణమే ఎత్తి తీరాలని డిమాండ్ చేశారు.

దీంతో ఐ ఏ బి మీటింగ్ లో జరిగిన చర్చ వివరాలతో పాటు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సూచనలను కూడా ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



గేట్లు ఎత్తివేతకు ప్రభుత్వాన్ని ఒప్పించిన శిల్పా

ఐ ఏ బి మీటింగ్ ముగిశాక రైతు బాంధవుడైన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఊరుకోలేదు.

శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టాన్ని, జూరాల నుంచి రిజర్వాయర్ లోకి వస్తున్న ఇన్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేశారు.

ఈరోజు నేరుగా ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి తోనే మాట్లాడారు.

రైతు సమస్యల విషయంలో తాను రాజీ పడే ప్రసక్తే లేదని పోతిరెడ్డిపాడు గేట్లను తక్షణమే ఎత్తివేసి, బానకచర్ల నుంచి వెలుగోడు ద్వారా తెలుగు గంగ, అలాగే కే సీ కెనాల్, కుందు, ఎస్ఆర్బిసిలకు సాగు నీరు విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. దీంతో ఇరిగేషన్ శాఖ పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేతకు రంగం సిద్ధం చేసింది.

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కృషి ఫలించింది.

ఎట్టకేలకు ఈ శుక్రవారం నాడు పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేతకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.




# అయ్యలూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 9:
నంద్యాల మండలములోని అయ్యలూరు గ్రామములో వరి పంట పై బుధవారం పొలం బడి కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాగంగా గ్రామ సభ నిర్వహించి పోలంబడి రైతులు 30 మందికి బ్యాలెట్ టెస్ట్ ని నిర్వహించి పొలంబడి ద్వారా రైతులను తమంతట తామే నిర్ణయము తీసుకునే విధముగా చేయడమే కాక రసాయన మందుల, పురుగు మందుల వాడకం తగ్గించడమే ధ్యేయమని తెలియజేయడం జరిగింది.అలాగే వరి నారుమడిని సందర్శించి నారుమడిలో పాటించవలసిన పద్ధతులు తెలిపి నారుని ప్రధాన పొలములో నాటేట ప్పుడు సూడోమొనాస్ ద్రావణంలో వేర్లు మునిగేలా నుంచి నాటుకోవాలి అని మరియు నారు చివరలు కత్తిరించి నాటుకోవడం వలన కాండము తొలుచు పురుగు ఉదృతి తగ్గించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమము లో ఏ ఈ ఓ లు ముక్తార్ బాషా, మని మోహన రెడ్డి, వి ఏ ఏ అనిల్ కుమార్ రెడ్డి మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న నీటి ట్యాంకును కూలదొస్తారా?

# ప్రజల ప్రాణాలు బలి గొంటారా?

ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఆగస్టు 9:
గత 20 సంవత్సరాల క్రితం ప్రజలతాగునీటి అవసరాల కొరకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేసింది శిథిలావస్థకు చేరుకొని పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి పొరపాటున గాలివానకు పడిపోతే ప్రజల ప్రాణాలు హరిమనాల్సిందే ఇలాంటి నీటి ట్యాంకును అధికారులు కులదొస్తారా ప్రజల ప్రాణాలు బలిగుంటారని క్రిష్టిపాడు గ్రామ ప్రజలు ప్రాణభయంతో ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు పడిపోవడానికి సిద్ధంగా ఉన్న నీటి ట్యాంకు దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు గ్రామంలో కలదు మసీదు దర్గా హొటల్లు జనసంచారం ఉండే ప్రదేశంలో నీటి ట్యాంకు ఉండడంతో ప్రాణం నష్టం సంభవిస్తుంది ట్యాంకును పడగొట్టాలని గడపగడప కార్యక్రమానికి వచ్చిన అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు మండల స్థాయి అధికారులు అందరూ ట్యాంకును వేడుకగా చూస్తున్నారే కానీ చర్యలు చేపట్టలేదు అంటున్నారు ప్రజలు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రాణ నష్టం జరగక ముందే ట్యాంకును తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పద్మావతి నగర్ కెసి కెనాల్ చానల్ ఆక్రమణపై సర్వే నిర్వహించిన అధికారులు.

**- కదలిన మూడు శాఖల అధికారులు - ఆక్రమణలపై మార్కింగ్**

**- ఆక్రమణకు గురైందని తేల్చిన అధికారులు - కలెక్టరు కు నివేదిక**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:
నంద్యాల జిల్లా కేంద్రంలో కెసి కెనాల్ చానల్ ఆక్రమణపై బుధవారం సర్వే చేశారు. సర్వే నెంబర్ 732,745ను చానల్ను గుర్తించారు. ఆక్రమణకు గురైన చోట మార్కింగ్ వేశారు. చానల్ను పద్మావతినగర్ సొసైటి ఆక్రమించిందని అధికారులు తేల్చారు. కలెక్టర్కు నివేదిక సమర్పించనున్నారు. వివరాల్లోకి వెళ్లితే... జిల్లా కేంద్రంలోని పద్మావతినగర్ సొసైటి కెసి కెనాల్ చానల్ను ఆక్రమించిందని సూర్య వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది. జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పించాలని కెసి కెనాల్, రెవెన్యూ సర్వే శాఖలను ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగా బుధవారం రెవెన్యూ, సర్వే శాఖ కెసి కెనాల్, మున్సిపల్ అధికారులు కెసి కెనాల్ చానల్ విస్తీర్ణాన్ని గుర్తించారు. చానల్ వెంట ఆక్రమణకు గురైన ప్రాంతాలకు మార్కింగ్ వేశారు. రెండు సర్వే నెంబర్లలో చానల్ ఆక్రమణకు గురైనట్లు అధికారులు తేల్చారు. మున్సిపల్ శాఖ నుంచి టిపిఎస్ శివుడు నాయక్, మండల సర్వేయర్ సహదేవుడు, మున్సిపల్ సర్వేయర్ చెన్నకేశవరెడ్డి, కెసి కెనాల్ ఎక వెంకటేశ్వర్లుతో కూడిన బృందం చానల్ వెంట పర్యటించారు. చానల్విస్తీర్ణాన్ని గుర్తించి ఆక్రమణకు గురైన ప్రాంతాలకు మార్కింగ్ వేశారు. పద్మావతినగర్ సొసైటి ప్లాట్ల కేటాయింపులో చానల్ విస్తీర్ణాన్ని తగ్గించిన విషయం బయట పడింది. పలు చోట్ల మూడు అడుగుల నుంచి 8 అడుగుల వరకు ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. సర్వే నివేదికను కలెక్టర్కు అందజేయనున్నారు. ఆక్రమణ తొలగింపు అంశంపై మూడు శాఖలు నివేదిక రూపంలో కలెక్టర్కు అందించనున్నారు. ముందుగా ఆక్రమించిన యజమానులకు నోటిసులు జారీ చేసే అంశాన్ని మున్సిపల్ శాఖ పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆక్రమణ దారులకు నిర్ణీత గడువును ఇచ్చిన తర్వాత స్వచ్ఛందంగా తొలగించుకోని పక్షంలో మున్సిపల్ శాఖ తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.





# ఛార్జీల మోత కరెంట్ కోత..

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 9:
మహానంది మండలం లో గత రెండు రోజులుగా రాత్రి సమయంలో కరెంటు కోతలతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు వాతావరణం వేడి తో ఉక్కపోత తో సతమతమవుతుంటే మరోవైపు రాత్రి సమయాల్లో విద్యుత్ కోతలతో దోమలతో గ్రామాల్లో చిన్న పిల్లలు ,వృద్ధులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి .విద్యుత్ (ఎల్ ఆర్) లోడ్ రిలీఫ్ సమస్య పై ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో క్రింది స్థాయి సిబ్బంది చేతులు ఎత్తేసినట్లు తెలుస్తుంది. దీంతో మండలంలోని గ్రామాలు చీకట్లో మగ్గుతున్నాయి. నేటి నుండి విద్యుత్ ఉద్యోగుల సమ్మె లేదా పెన్డౌన్ కారణంగా ఇప్పటికే తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆలస్యం చేస్తున్నారా అనేది తెలియ రావడం లేదు. మండలంలో ప్రజలు భరించలేని విద్యుత్ చార్జీల భారం మోస్తున్న కూడా ఈ విద్యుత్ కోతలలో అంతర్యమేమిటో తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న. మండల అధికారులు ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజల కోరుతున్న పరిస్థితి.




# జాతీయ జెండాను జిల్లా ఎస్పీ కి అందజేసిన నంద్యాల తపాలా డివిజన్ అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:
నంద్యాల తపాలా డివిజన్ అధికారులైన సూపరింటెండెంట్ పార్వతి శ్రీనివాస రెడ్డి మార్కెటింగ్ ఎగ్జిక్యూటర్,వెంకటేశ్వర్ రెడ్డి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీసు ప్రదాన కార్యలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ జెండాను అందజేశారు. ఈ సంధర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం 76 వ స్వాతంత్ర దినోత్సవ వేడులకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా 2.0 ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టాఫీసుల్లో త్రివర్ణ పతాకాలను రేపటి నుండి 15 వ తేదీ వరకు అందుబాటులో ఉంచనుంది. ప్రతీ ఇంటికి త్రివర్ణ పతాకం అందించేందుకు పోస్టాఫీసులు వేదిక కానున్నాయి. ఈ క్రమంలో ప్రతి కేంద్ర ప్రభుత్వం పోస్టాఫీసుల్లో రూ.25లకు జాతీయ జెండాలను అందించనుంది. దీనిలో భాగంగా జాతీయ జెండాలను పొందాలనుకునేవారు డిపార్ట్మెంట్ ఈ-పోస్టాఫీసు ద్వారా కూడా పొందవచ్చు. లేదా తపాలా శాఖ వెబ్ పోర్టల్ (https://www.epostoffice.gov.in)) ద్వారా జాతీయ జెండాను ఆన్లైన్లో పొందవచ్చు . అలాగే జాతీయ జెండాను దగ్గరలోని పోస్టాఫీసుల్లో ఆఫ్లైన్ విధానంలో రూ.25 ల కు పొందవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగరాలని జిల్లా ఎస్పీ కోరారు.





# వర్ఫ్ భూమి ఆక్రమణపై సర్వే.

**- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే**

**- ఆక్రమణకు గురైనట్లు గుర్తింపు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 9:
నంద్యాల మండలంలోని కానాల పోలి మేర వక్స్ భూమి ఆక్రమణపై రెవెన్యూ, వర్ఫ్ శాఖలు సర్వే చేశాయి. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశాల మేరకు మంగళవారం రెండు శాఖల అధికారులు సర్వే నెంబర్లు 1139, 1084, 1138,1096 సర్వే చేశారు. బాధితురాలు కోయ పెద్ద వెంకటమ్మ, కెఎన్ చెన్నకేశవరాజు ఫిర్యాదు మేరకు వక్స్ భూముల సరిహద్దులను సర్వే చేశారు. వక్స్ శాఖ జిల్లా అధికారిణి పర్వీన్, ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, సర్వేయర్ శ్రీనివాసులు, రెవెన్యూశాఖ సర్వేయర్ సహదేవుడు, విలేజ్ సర్వేయర్ ఇర్ఫాన్లు సర్వే చేశారు. వర్ఫ్ భూములు ఆక్రమణకు గురైనట్లు అధికారులు సర్వేలో బయట పడింది. వక్స్ శాఖ రాష్ట్రస్థాయి సమావేశం అమరావతిలో గురువారం ఉండటంతో ఆ శాఖ సర్వే నివేదికను సమర్పించనున్నారు. వక్స్ భూమిలో వెంచర్లకు రహదారిని ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. వెంచర్లలో కొన్ని ప్లాట్లు వక్స్ భూమిలో ఏర్పాటు చేసి పక్క సర్వే నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. సర్వే నెంబర్ 1040లో మిగులు భూమిని వెంచర్లో ప్లాట్లుగా చూపించి రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రెవెన్యూ సమర్పించే నివేదికపై రాష్ట్రస్థాయి సమావేశంలో అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తాం.

## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 09:
అన్ని గూడెలలోని గిరిజనుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కె. రాజు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె. బాలా నాయక్, ప్రధాన కార్యదర్శి కే రవి నాయక్, వివిధ సంఘాల నాయకులు విక్రమ్ సింహ నాయక్, శంకర్ నాయక్, స్వామినాయక్, రవీంద్రనాయక్, జవహర్ నాయక్, శ్రీను నాయక్, గోపాల్, అశోక్ నాయక్, రామచంద్రుడు, సలోమీ, ఈశ్వర్, నారాయణమ్మ, నరసింహారావు, తోటరాముడు, రామ్ బాలాజీ నాయక్, డిఆర్ఓ పుల్లయ్య జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు, ఎటిడబ్ల్యుఓ హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో శ్రీశైలంలో భారత రాష్ట్రపతి గిరిజనులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశలో చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే నెరవాడ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా రాష్ట్ర గవర్నర్ చెంచు విద్యార్థులతో ముచ్చటించి వారి బాగోగులు తీసుకొని చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. షెడ్యూల్ తెగల ప్రజల అభివృద్ధికి సంబంధించి జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ తెగల ప్రజలకు ఆసక్తి ఉన్న రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ నిప్పించి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి విషయాలలో అన్ని సంఘాలు ఏకమై కోఆర్డినేషన్ తోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.
చదువుతోనే తలరాత మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులు ఎంత బాగా చదివితే భవిష్యత్తు అంత



బాగా మారుతుందన్నారు. బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, స్కూల్ కు రాని పిల్లలను గుర్తించి తిరిగి స్కూల్లలో చేర్పించాలని సంబందిత నాయకులను సూచించారు. ప్రభుత్వం స్కూల్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం ఒక మంచి ఉద్దేశమని దీన్ని సద్వినియోగం చేసుకొని ఇంగ్లీష్ మీడియంలో విద్యను అభ్యసించడం వల్ల పిల్లలు భవిష్యత్తులో ఎంతో పైకి ఎదిగే అవకాశం ఉందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల గిరిజన నాయకులు వివిధ అంశాలపై సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు జిల్లా కలెక్టరును శాలువాతో సన్మానించారు.

# ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కధం తొక్కిన టిడిపి.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 9: ద
శిరివెళ్లలో నేడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భూమా అభిమాన కోలాహాలం సందడి సందడిగా మారింది . మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో శిరివెళ్ల వీధుల్లో కిక్కిరిసిపోయాయి. సిరివెళ్ల గ్రామానికి చెందిన కాపు సామాజిక యువ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు భూమా భార్గవ్ రామ్ నాయుడు గారికి భూమా జగత్ విఖ్యాత రెడ్డి గారికి భానసంచా పేలుళ్లు డప్పు వాయిద్యాలు కళాకారుల విన్యాసాలు మధ్య బంతిపూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు . గ్రామంలోని ప్రధాన రహదారిపై తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రి ఇతర ముఖ్య నేతలు అభిమానులు ఉల్లి వెంకటసుబ్బయ్య గారి ప్రత్యేక కార్యాలయానికి చేరుకున్నారు.
వెంకటసుబ్బయ్య గారి కార్యాలయంలో పలువురు యువకులు ప్రముఖులు ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ఉల్లి వెంకటసుబ్బయ్యకు ఇతర యువ నేతలకు పార్టీ కండువా కప్పి తెలుగు దేశం పార్టీలో కి ఆహ్వానించారు . అనంతరం మాజీమంత్రి భూమా అఖిలప్రియ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ లు ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా ఏకమై పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.
ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తున్నదని అటువంటి ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.
తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఉత్సాహం ఆశయం నెరవేరేవరకు అంకిత భావంతో కొనసాగాలన్న
అనంతరం ఉల్లి వెంకటసుబ్బయ్య గారి నివాసానికి చేరుకొని ఆయన తండ్రి ఉల్లి గుర్రప్పను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
ఉల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు ఉన్నందున పార్టీ శ్రేణులకు అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశాడు.
మ్యూజికల్ సౌండ్ సిస్టంతో తెలుగుదేశం పార్టీ పాటలు డైలాగులు ఆ పార్టీ యువతను ఉర్రూతలు ఊపింది.



సిరివెళ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసీ నేత పి పి లింగమయ్య గారి గృహానికి చేరుకొని పిపి లింగ మయ్య గారి సతీమణి నీ పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప మాజీ ఎంపీటీసీ గంతీ తానేష ఎంపీటీసీ యామా శ్రీనివాసులు టిడిపి బీసీ నేత పిపీ లింగమయ్య పసుల రామకృష్ణ శీలం లక్ష్మి ప్రసాద్. ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి కేసి కెనాల్‌కు నీళ్లు వదిలాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:
పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి తీసుకెళ్లాలకు నీళ్ల వదిలి రైతుల ఆదుకోవాలని టిడిపి యువ నాయకులు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు తాతి రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కే .సీ కెనాల్ మేజర్ కాలువను 16వ గేటు వద్ద వాటి కింద ఉన్నటువంటి ఉప కాల్వలను పర్యవేక్షణ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ప్రముఖ సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డిభూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి గారు తదితరులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో రైతులతో ఈరోజు ఉదయము 11 గంటల నుండి ఒంటి గంట వరకు కర్నూల్ ,కడప కాలువను వాటి యొక్క తూములు మరియు ఉపకాలువలను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించడం జరిగినది. ఉపకాల్వలలో ఒంద్రు మట్టితో, పిచ్చి మొక్కలతో, చిన్న చెట్లుతో పేరుకుపోవడంతో కాలువకు నీళ్లు వస్తే సరిగా అందని పరిస్థితి కనిపిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి అన్నారు. ఈ కాలువను ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మరియు రైతులు వారి వెంట ఉండి పరిశీలించడం జరిగింది. నంద్యాల ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతులు



కేసి కెనాల్ క్రింద సాగు రైతులు పడుతున్న ఇబ్బందులు అనేకం ఉన్నప్పటికీ ఇరిగేషన్ శాఖ వారు నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు.కే సీ కెనాల్ పూడిక తీయకపోవడంతో వచ్చే అరకురో నీళ్లు కూడా రైతాంగానికి ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీనికంతటికి ప్రధాన కారణం అధికార పార్టీ మరియు స్థానిక ఎమ్మెల్యే రైతులు పడే ఇబ్బందులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికే కెనాల్ కింద ఉన్న ఆయకట్టు కింద వరి నాట్లు పూర్తి కావలసినటువంటి పరిస్థితి అయితే నేటి వరకు వరి నాట్లు పడకపోవడం రైతులు గందరగోళ పరిస్థితి నెలకొంది. శ్రీశైలం రిజర్వాయర్లో పూర్తి సామర్థ్యంతో నీళ్లు ఉన్నప్పటికీ కాల్వకు నీళ్లు రాకపోవడంతో రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతులను



ఆదుకోవాలని అదేవిధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కేసీ కెనాల్కు నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు కడప కర్నూలు కాలువల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రెడ్డి గారికి మెమొరండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ.విఆర్ ప్రసాద్, కాపు సామాజిక వర్గం నాయకుడు,మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, ఒంటేలగల భాస్కర్ రెడ్డి, గోస్పాడు విశ్వనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ కృపాకర్, అజ్మీర్, దూదేకుల ఉస్సెని, పీరయ్య చౌదరి, ప్రముఖ కాంట్రాక్టర్ చాంద్ బాషా, రామకృష్ణ యాదవ్, కాంట్రాక్టర్ మండ్లగురప్ప, న్యాయవాది డా.జి బాలస్వామి, రామయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనలో బి ఎల్ ఏ లను భాగస్వామ్యం చేయండి .

## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 09:
ఈనెల 21వ తేదీ వరకు ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన జరుగుతుందని బి ఎల్ ఏ లను భాగస్వామ్యం చేసి తప్పులు లేని పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, బిజెపి తరఫున ఎం. గంగాధర్, సిపిఐ పార్టీ తరఫున ఎన్ రంగనాయుడు, సిపిఐఎం ప్రతినిధి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరఫున నరేంద్ర కుమార్, వైయస్సార్ సిపి పార్టీ తరఫున అనిల్ అమృతరాజ్, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21 వ తేదీ వరకు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఓట్లు వేరువేరు పోలింగ్ స్టేషన్లో ఉండకుండా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. డూప్లికేట్ ఓటర్లను సుమోటోగా కాకుండా ఫామ్ 7 ద్వారా తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు చనిపోయిన ఓటర్లపై సంబంధిత ఈఆర్వోలు సర్టిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైందని ఏమాత్రం లోపాలున్న సంబంధిత ఈఆర్ఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న ఇంటింటి సర్వే ను నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆయన ఆదేశించారు. నందికొట్కూర్, శ్రీశైలం, ఆళ్లగడ్డ నియోజకవర్గాలలో చెంచుగూడెం లలో దాదాపు 2000 మంది గిరిజన ఓటర్లు నమోదు కావాల్సిందని.... ఈ అంశంపై సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించి ఓటరు జాబితాలో నమోదు నమోదు చేయడంతో పాటు సంబంధిత ధృవపత్రాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు

# ఐ డి బి సమావేశంలో నీటి విడుదల తేదీ ఖరారుచేయకపోవడం అన్యాయం .



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 9:
నంద్యాల జిల్లాలోని త్రాగునీరు, సాగు నీరు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీళ్లను వదిలి జిల్లాలోని జలాశరాలకు తద్వారా అన్ని కాలువలకు నీళ్లు వదలాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్ గారు, జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, జిల్లా నాయకులు సురేష్, సుధాకర్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్క్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం నేటికీ 863 అడుగులు చేరుకున్నది. నీటి వనరులచట్టం ప్రకారం శ్రీశైలం నీటిమట్టం 854 అడుగులకు చేరిన వెంటనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీళ్లు వదలాల్సి ఉన్నది. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఎనిమిది వందల అరవై మూడు అడుగులకు చేరిన నీళ్లు వదలకపోవటం వల్ల జిల్లాలో ఇప్పటికీ వేసినటువంటి పంటలు ఎండిపోతున్నవి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మెల్యేలు మరియు రాష్ట్ర మంత్రులు, సాగునీటి ప్రాజెక్టుల ఉన్నత స్థాయి అధికారులు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు , జిల్లా కలెక్టర్ గారితో జరిగిన ఐడిబిఐ సమావేశంలో పోతిరెడ్డిపాడు హెడ్ లెటర్ ద్వారా నీళ్లు విడుదలపై ఒక స్పష్టమైన ప్రకటన చేయకపోవడం, నీళ్లు వదిలే తేదీ నిర్ణయించకపోవడం సిగ్గుచేటు. ప్రస్తుతంజిల్లాలోఖరీఫ్ లో వేసినపంటలు ఎండిపోతున్నవి. రైతంగం తీవ్రంగా నష్టపోతారుశ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి 875 అడుగులు తర్వాతనే చేయాలని నిబంధన ఉన్న కూడా ఇప్పుడే విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ బోర్డు ఉన్న నీటిని కిందికి వదులుతున్నారు ఫలితంగా రాయలసీమ ప్రజల గొంతు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కావున జిల్లా త్రాగునీరు సాగునీటి కొరకుకలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకొని తక్షణమే శ్రీశైలం జలాలను పోతిరెడ్డిపాడు ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కౌన్సిలర్ చంద్రారెడ్డి చొరవతో కాలనీ రోడ్లకు మరమ్మతులు



బొల్లారం) ఇటీవల కురిసిన వర్షాలకు మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీ'లో వరద నీటితో ధ్వంసమైన రోడ్లను బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మరమత్తులు చేయించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ సిబ్బంది చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని కాలనీ వాసులకు సూచించారు. కాలనీ రోడ్లను బాగు చేయించిన కౌన్సిలర్'కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్ , దత్తు , మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.